


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

సోమవారం, ఆగస్టు 17, 2026 పేజీలు :5


## అనుమతి పత్రాలను ట్యాంపరింగ్ చేసిన కలప అక్రమదారులు అరెస్ట్



# రెచ్చిపోతున్న రేషన్ మాఫియా




- మూడు నెలల కోటాపై మాఫియా కన్ను
- అర్ధరాత్రి వేళల్లో బొలెరో వ్యాన్లలో బయటి రాష్ట్రాలకు తరలింపు
- రేషన్ బియ్యం తరలింపుకు పాత్రధారులు సూత్రధారులు రేషన్ డీలర్లే
- మండలంలో చర్చించుకుంటున్న ప్రజలు
- రేషన్ బియ్యాన్ని సరిహద్దులు దాటించేస్తున్న దళారులు
- అన్నీ తెలిసిన పట్టని సివిల్ సప్లై అధికారులు
- ఇకనైనా రేషన్ మాఫియాకు అడ్డుకట్ట వేస్తారా లేదా చూడాలి.?



బోనకల్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి) :
పేద ప్రజలకు ప్రతినెలా ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నది. టన్నుల కొద్ది బియ్యం బ్లాక్‌మార్కెట్‌కు తరలిపోతున్నది. ప్రస్తుతం ప్రభుత్వం ఒకేసారి మూడు నెలల బియ్యం ఇస్తుండడంతో రేషన్ మాఫియా రెచ్చిపోతున్నది. రేషన్ షాపుల నుంచి, అక్కడక్కడా లబ్ధిదారుల నుంచి దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి, అధికారులకు మామూళ్లు ముట్టజెప్పి రేషన్ మాఫియా దారులు బ్లాక్ మార్కెట్లోకి విక్రయిస్తున్నారు. ఈ సారి ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ చేయడంతో పెద్దఎత్తున రేషన్ మాఫియాదారులు అక్రమ సంపాదనకు తెరలేపారు. టన్నుల కొద్ది, వందల బస్తాలను తక్కువ ధరకు కొనుగోలు చేసి, టాటా ఏసీ, బొలెరో వ్యాన్ లలో లోడ్ చేసి అర్ధరాత్రి వేళల్లో అధికారుల కళ్ళుగప్పి ఎవరూ లేని సమయంలో బయటి రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ముఖ్యంగా ఈ 3 నెలల రేషన్ బియ్యాన్ని డీలర్లే రేషన్ షాపులకు వచ్చిన లబ్ధిదారులతో మాట్లాడుకుని వారి వద్ద నుండి తక్కువ ధరకు సేకరించి, టన్నుల కొద్ది బియ్యాన్ని అర్ధరాత్రి అధికారులు ఎవరూ లేని సమయంలో తరలిస్తున్నట్లు మండలంలో జోరుగా చర్చించుకుంటున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు మాత్రం దళారుల నుంచి నెలవారీ మామూళ్లు తీసుకొని అటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదనే విమర్శలు గట్టిగానే వినిపిస్తున్నాయి.? ప్రభుత్వం ఇచ్చే ఈ మూడు నెలల రేషన్ బియ్యం మొదలైన 15 రోజుల వ్యవధిలోనే టన్నులకొద్దీ రేషన్ బియ్యాన్ని బయట రాష్ట్రాలకు తరలించడంలో రేషన్ డీలర్లే ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.? దీనితో మండలంలో అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. రేషన్ బియ్యం వ్యాపారులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సివిల్ సప్లై అధికారులు మీన వేషాలు వేస్తున్నట్లు తెలుస్తుంది.?

## నేటి నుంచి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో

# ప్రజావాణి



జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో
ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహణ
మండల ప్రజలు తమ సమస్యలు, దరఖాస్తులను మండల స్థాయిలోనే అందజేయాలి

# యువశక్తిని నిర్వీర్యం చేస్తున్న పాలకులు

## యువతతోనే సమాజ మార్పుసిపిఐ నేత బాగం

## చింతల వినయ్ నేతృత్వంలో వందలాది మంది సిపిఐలో చేరిక

## పార్టీ జెండా కప్పి సాదరంగా ఆహ్వానించిన నేతలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
దేశ జనాభాలో సగ భాగానికి పైగా కలిగిన యువశక్తిని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని సిపిఐ జాతీయ –సమితి సభ్యులు, ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు.ఉద్యోగ, ఉపాధి రంగాలలో నిర్లక్ష్యం –వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆదివారం చింతల వినయ్ ఆధ్వర్యంలో వందలాది మంది యువకులు సిపిఐలో చేరారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి ఖానాపురం హవేలీ నాల్గవ డివిజన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ –సందర్భంగా ఖానాపురం హవేలీ సిపిఐ కార్యదర్శి ఏనుగు గాంధీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో



# అనుమతి పత్రాలను ట్యాంపరింగ్ చేసిన కలప అక్రమదారులు అరెస్ట్

ఏసీపీ సిసియస్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఫారెస్ట్ అధికారులు జారీ చేసిన అనుమతి పత్రాలను ట్యాంపరింగ్ చేసి కలప అక్రమ రవాణా చేసిన ఇద్దరు నిందుతులను సెంట్రల్ క్రైమ్ స్టేషన్ పోలీసులు అరెస్ట్ చేసిన రిమాండ్ తరలించినట్లు సిసియస్ ఏసీపీ మహ్మద్ సర్వర్ తెలిపారు.గత ఏడాది డిసెంబర్ లో ఖమ్మం ఫారెస్ట్ రేంజర్ ఫిర్యాదు మేరకు ఖమ్మం సిసియస్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఏసిపి మహమ్మద్ సర్వర్ పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ గౌడ్ దర్యాప్తు చేసి నిందితులను ఆదివారం అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.కేసు వివరాలు ప్రకారం నల్ల తుమ్మ కర్ర సరఫరా కోసం ఖమ్మం ఫారెస్ట్ కార్యాలయం నుండి వేరే ప్రైవేట్ వ్యక్తుల పేరు మీద అనుమతి పత్రాలను తీసుకోని దానిని టాంపరింగ్ చేసి సంద్ర కర్ర గా పేరు మార్చి, చుట్టు పక్కల గ్రామాలైన అయ్యగారూపల్లి,కురవి,సీరోలు, కంపెల్లి, మహబూబాబాద్ ప్రాంతాల్లో నుండి సంద్ర చెట్లను నరికి ఇట్టి నకిలీ పర్మిషన్ పేరు తో విజయవాడ కు చెందిన రాధే శ్యామ్ కు విక్రయించిన సూర్యాపేట జిల్లా, మోతే మండలం, గోప్య తండా కు చెందిన కర్ర వ్యాపారి కొర్ర శివ తో పాటు రాధే శ్యామ్ ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.నిందితుడు కొర్ర శివ పై వరంగల్, మహబూబాబాద్ జిల్లాలో కూడా ఫారెస్ట్ కేసులు నమోదు అయినట్లు విచారణ తెలిందని తెలిపారు.రాధే శ్యామ్ అనే వ్యక్తి ఇట్టి కర్ర ను మధ్య ప్రదేశ్ లోని జాబువా పట్టణం లోని ాావీ ఎంటర్ప్రైజెస్ అబ్దుల్ రహేమాన్ కు సరఫరా చేశారని, మధ్య ప్రదేశ్ లో ఇట్టి కర్ర ను పాన్ మసాలా లో వాడే కత్తా తయారీలో వాడుతారన్నారు. ఈ విధంగా సుమారు 9 లారీ ల కర్ర కు ఇతర రాష్ట్రాలకు సరఫరా చేశారని పేర్కొన్నారు.ఈ కేసులో మరింత లోతుగా విచారణ కొనసాగుతుందని ఇతరుల ప్రమేయన్ని గుర్తించి అరెస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కేసు నందు ప్రతిభ కనబరచిన ఏసీపీ సర్వర్,ఇన్స్పెక్టర్ ఎస్.రాజ్‌కుమార్ గౌడ్,ఎస్సై ఎ. వంశీ కృష్ణ,కానిస్టేబుల్ శ్రీనివాస్,హరి,జానీ,నరింహారావు,సుధీర్,సతీష్, సుందర్, శ్రీధర్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభిందించారు.

# రెచ్చిపోతున్న రేషన్ మాఫియా!

దళారులు కిలో రేషన్ బియ్యాన్ని రూ. 8 నుంచి రూ.12 వరకు కొనుగోలు చేసి, ఆటోల ద్వారా శివారు ప్రాంతాలకు తరలించి, డంపింగ్ చేసి, అక్కడి నుంచి బయటి రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు తెలుస్తుంది.? ఆంధ్రకు చెందిన ఓ రేషన్ మాఫియా డాన్ తో మండల రేషన్ డీలర్లు కుమ్మక్కై అధికారులకు రేషన్ దళారుల నుంచి నెలకు రూ.30 వేల నుంచి రూ.50వేల వరకు మామూళ్లు ముడుతున్నట్లు ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.? అందుకే అధికారులు ఏమి పట్టనట్లు మౌనంగా ఉన్నట్లు తెలుస్తుంది.?

ఈ రేషన్ బియ్యం అక్రమ రవాణాలో చాలామంది దళారులు ఉన్నట్లు తెలుస్తుంది.? ఈ దళారులకు రేషన్ డీలర్లు కూడా అండ ఉండి బియ్యాన్ని తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.? ప్రధానంగా ఈ అక్రమ రేషన్ దందాకు పాత్రధారులు సూత్రధారులు రేషన్ డీలర్లే ఉన్నట్లు మండలంలోని గ్రామాల్లో బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కనీసం ఏనాడైనా సివిల్ సప్లై అధికారులు, మండల రెవెన్యూ అధికారులు మండలంలో ఉన్న రేషన్ షాపులపై తనిఖీలు నిర్వహించారా.? కనీసం అటువైపు ఎన్నడైనా తిరిగి చూశారా అంటూ అధికారులపై మండల ప్రజలు మండిపడుతున్నారు. సివిల్ సప్లై అధికారులు తనిఖీలు నిర్వహిస్తే ఇంత జరుగుతుందా.? అనేది మండలంలో నడుస్తున్న చర్చ. మండలంలో వివిధ గ్రామాల నుంచి రేషన్ మాఫియాదారులు లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఆటోల ద్వారా సేఫ్‌జోన్ ప్రాంతాలకు తరలించి అక్కడి నుంచి అర్ధరాత్రి తర్వాత లారీల్లో లోడింగ్ చేసి బయటి రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు సమాచారం.?

అధికారులకు నెలవారీ మామూళ్లు ముట్టజెప్పి, డీలర్లే చీకటి వ్యాపారాన్ని జోరుగా నడిపిస్తున్నట్లు తెలుస్తున్నది.? ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఈ సన్న బియ్యం పేదలు తినటం తక్కువ అయితే పేదల దగ్గర నుంచి డీలర్లు, రేషన్ మాఫియా దారులు తక్కువ ధరకు సేకరించి ఇతర రాష్ట్రాలకు తరలించి ఎక్కువ ధరకు విక్రయించుతున్నట్లు జోరుగా విమర్శలు వస్తున్నాయి. ఇంత జరుగుతున్న అధికారులు ఏమి పట్టనట్లుగా మౌనంగా ఉండటంపై భారీగా విమర్శలు వస్తున్నాయి. ఇదంతా ఎవరి అండదండలతో జరుగుతున్నాయో, అధికారుల మౌనానికి గల కారణాలేమిటో తెలియాల్సి ఉంది. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు రేషన్ మాఫియాకు అడ్డుకట్ట వేస్తారు లేదో వేచి చూద్దాం.?

# యువశక్తిని నిర్వీర్యం చేస్తున్న పాలకులు

హేమంతరావు మాట్లాడుతూ పాలకులు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారని ముఖ్యంగా ఉపాధి కల్పన రంగాలపై వివక్ష ప్రదర్శిస్తున్నారన్నారు.నైపుణ్యత కలిగిన యువతకు సైతం ఉపాధి దొరకడం లేదని నైపుణ్యత లేని వారు ఏదో ఒక రకంగా ఉపాధి పొందెందుకు ప్రయత్నిస్తుంటే పాలకులు రకరకాల చట్టాలతో బతక లేని పరిస్థితిని సృష్టిస్తున్నారని హేమంతరావు తెలిపారు. మోడీ –అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడ ఉద్యోగ అవకాశాలు కల్పించకపోగా యావత్ ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు తాకట్టు పెట్టి –దేశాన్ని ప్రైవేటీకరణ వైపు పరుగులు పెట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. తనకు ఎదురు లేదనుకుంటున్న మోడీని ఈ దేశ –యువశక్తి మెడలు వంచిందని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన పోరాటంతో మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయక తప్పలేదని ఆయన తెలిపారు. రాజకీయాల్లో అవినీతిపై యువత భగ్గుమంటున్న సమయంలో యువతకు –మద్దతుగా నిలుస్తూ యువజన పోరాటాల్లో పాలుపంచుకున్న సిపిఐలో యువకులు చేరడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని హేమంతరావు తెలిపారు. ముఖ్యంగా నిరుద్యోగ –భృతి, ఉద్యోగాల కల్పన విషయంలో ఆడిన మాట తప్పిందని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అనేక డిక్లరేషన్లు ఇచ్చిందని ఏ డిక్లరేషన్ను అమలు చేసే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన అనేక పోరాటాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేస్తున్న సిపిఐ ఇటీవల జన చైతన్య యాత్రలు నిర్వహించి ప్రజా ఉద్యమాలకు నూతన జవసత్వాలను తీసుకు వచ్చిందన్నారు. చింతల వినయ్ సహా పార్టీలో చేరిన –వారందరిని సిపిఐ సగర్వంగా ఆహ్వానిస్తుందని హేమంతరావు తెలిపారు. ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు ప్రసంగించగా ఆహుతులను హవేలీ సహాయ కార్యదర్శి నానబాల రామకృష్ణ ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల –మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వరదా నర్సింహారావు,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రతాపనేని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్, విజయ్, రాకేష్,పవన్,రాజు, కిషోర్,కిరణ్, రంజిత్ తదితరులకు పార్టీ కండువాలు కప్పి సిపిఐలోకి ఆహ్వానించారు.



# తిరుమలాపురంలో ముమ్మరంగా పారిశుధ్య చర్యలు.

చింతకాని మండలం, ఆగస్టు 16ప్రజాజ్యోతి :

చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో పారిశుధ్య చర్యలను ముమ్మరం చేశారు. గ్రామంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా, డ్రైనేజీ కాలువల చుట్టూ పిచ్చి మొక్కలు విపరీతంగా పెరగడంతో దోమల బెడద పెరుగుతున్న విషయాన్ని గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు గుర్తించారు.

దీంతో వెంటనే స్పందించిన సర్పంచ్ గ్రామంలోని రోడ్ల ఇరువైపులా, డ్రైనేజీ కాలువల పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించేందుకు చర్యలు చేపట్టారు. గ్రామం మొత్తం పరిధిలో పిచ్చి మొక్కలపై కలుపు మందు పిచికారీ చేయించారు.దోమల వృద్ధికి కారణమయ్యే పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు, గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డ్రైనేజీ కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని ఆయన కోరారు.



# నేటి నుంచి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో ప్రజావాణి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి వచ్చి అర్జీలు సమర్పించే ప్రజల సౌకర్యార్థం ప్రజా సమస్యలను మండల స్థాయిలోనే తెలుసుకొని పరిష్కరించే ఉద్దేశ్యంతో నేటి నుండి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో ప్రజావాణి కార్యక్రమాన్నినిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణితో పాటు, ప్రతి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు.మండల కేంద్రాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆయా మండలాల ప్రజలు తమ సమస్యలు, వినతులు, దరఖాస్తులను మండల స్థాయిలోని ప్రజావాణిలో సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు.ప్రజలు తమ సమస్యలు,దరఖాస్తుల కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే ప్రజావాణి ద్వారా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని కలెక్టర్ తెలిపారు. మండల స్థాయిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# శివసాయినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఏకగ్రీవం

**అధ్యక్షులుగా ప్రభాకర్ రావు,కార్యదర్శిగా శ్రీధర్ కమిటీని అభినందించిన కాంగ్రెస్ నాయకులు మట్టా**



**సత్తుపల్లి ఆగస్టు16(ప్రజా జ్యోతి)**
సత్తుపల్లి పట్టణం 5వ వార్డుకు చెందిన శివసాయి నగర్ కాలనీలో ప్రజలు వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. కాలనీ స్థాపించి 25 సంవత్సరాలు అయినప్పటికీ సమస్యలు ఎక్కడి గొంగళి అక్కడే ఉన్నట్లుగా ఉండటంతో,ఈ సమస్యలను పరిష్కరించుకునే దిశగా ఒక కమిటీ ఉంటే బాగుంటుందని,ఆలోచన చేసి శివ సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా సిహెచ్. ప్రభాకరరావు, గౌరవ అధ్యక్షులుగా జి జగన్నాథ రావు,ఉపాధ్యక్షులుగా డి సింధుజ, ప్రధాన కార్యదర్శిగా బి శ్రీధర్, కోశాధికారిగా మరీదు రాము, సహాయ కార్యదర్శిగా సిహెచ్ శ్రీనివాసరావు, కార్యదర్శులుగా ఎం నాగబాబు, ఎం మోహన్,సిహెచ్ సందీప్, డి.ధర్మయ్య,డి లక్ష్మణరావు, సిహెచ్ సందీప్ , వై.యువరాజు ,ఎం సత్యవాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విధానంగా ఎన్నికైన నూతన కమిటీని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా, వార్డ్ కౌన్సిలర్ , ఎస్ కె.హకీమ్ అభినందించారు. శివ సాయినగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. శివ సాయి నగర్ కాలనీలో ఉన్న సమస్యలను గూర్చి శనివారం నాడు బింగి కన్నా రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శివసాయినగర్ స్త్రీలు వినతి పత్రం అందజేయగా,సానుకూల స్పందించి సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు,యువత, మహిళలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఆత్మగౌరవం కోసం మరో పోరాటం కు సిద్ధం కావాలి

**తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిన ప్రభుత్వం**
**టీ.జేఏసీ జిల్లా చైర్మన్ మందడి ఇజ్రాయిల్.**



**నేలకొండపల్లి, ఆగస్టు 16 ప్రజా జ్యోతి :**
తెలంగాణ ఆత్మగౌరవం కోసం మరో పోరాటం కు సిద్ధం కావాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటి జిల్లా చైర్మన్ మందడి ఇజ్రాయిల్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలం లోని పలు గ్రామాలలో పర్యటించారు. ఉద్యమకారులతో సమావేశాలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది ఆత్మబలిదానాలు చేశారని పేర్కొన్నారు. కానీ నేడు వారి బలిదానాలకు విలువ లేకుండా పోతుందన్నారు. వారి ఆశించిన లక్ష్యం నేరవేరటం లేదన్నారు. అమరవీరుల త్యాగాల ను విస్మరించిందన్నారు. నిధులు, నియమకాలు మరిచిపోయారన్నారు. మాట తప్పిన ప్రభుత్వం పై క్షేత్ర స్థాయిలో ఉద్యమాలు చేపట్టేందుకు కార్యచరణ ను రూపొందించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవం ను కాపాడుకునేందుకు మరో ఉద్యమం కు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. టీజేఏసీ ని గ్రామ స్థాయిలో బలోపేతం చేసేందుకు రాజకీయాలకు అతీతంగా ఐక్యం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో టీజేఏసీ ని పటిష్టం చేసేందుకు తొలుత డివిజన్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే జిల్లా సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో టీజేఏసీ నాయకులు గాదరి వెంకన్న, జీ.రవి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు గా ఉప్పు హనుమంతరావు

**ఘనంగా సత్కరించిన కాంగ్రెస్ నాయకులు మట్టా**

**సత్తుపల్లి ఆగస్టు16(ప్రజా జ్యోతి)**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా నియమితులైన ఉప్పు హనుమంతరావు కు సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పు హనుమంతరావు ను రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శాలువాలతో సత్కరించి,అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీసీల హక్కులు, సంక్షేమం కోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘం చేస్తున్న కృషిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సత్తుపల్లి నియోజకవర్గంలో సంఘాన్ని బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. బీసీ వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో బీసీ సంక్షేమ సంఘాన్ని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, బీసీల ఐక్యత, హక్కులు, ఆత్మగౌరవం కోసం కృషి చేస్తానని



ఉప్పు హనుమంతరావు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ కు మరియు నాయకులకు, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా, అలవాలా కరుణాకర్ బాజీ, దేవల్ల శ్రీను, ప్రసాద్ తదితరులు పాల్గొని ఉప్పు హనుమంతరావు కు శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి

**నేలకొండపల్లి, ఆగస్టు 16 ప్రజా జ్యోతి:**
మండల పరిధిలోని కోరట్ల గూడెం గ్రామానికి చెందిన షేక్ అక్బర్ – అఫీజా దంపతుల కుమార్తె రిసెప్షన్ ముదిగొండ మండలం పమ్మి గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.దాంపత్య జీవితంలో దేవుడు చల్లగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.



# నూతన విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

## విద్యుత్ అధికారులకు సన్మానం

**నేలకొండపల్లి, ఆగస్టు 16 ప్రజా జ్యోతి :**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మంగాపురం గ్రామ పరిధిలో విద్యుత్ అధికారులకు మంగాపురం తండా లో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను గ్రామ సర్పంచ్ అశోక రాణి చేతుల మీదుగా ప్రారంభించారు. విద్యుత్ వ్యవస్థలో నూతనంగా వచ్చినటువంటి యూనిఫామ్ సర్వీస్ లైన్స్ పద్ధతి ద్వారా నూతనంగా 11 కెవి మరియు 25 ఖవా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగినది, విద్యుత్ శాఖ వారిచే త్వరితగతిన పని పూర్తయినందుకు ధీరావత్ పుష్పావతి చాలా సంతోషాన్ని వ్యక్త పరచడం జరిగింది.ఇట్టి కార్యక్రమములో ఖమ్మం డివిజనల్ ఇంజనీర్ టి. వెంకటేశ్వర్లు మరియు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కూసుమంచి పి . వెంకట్, నేలకొండపల్లి మండల విద్యుత్ అధికారి జీ .రవి, మంగాపురం తండా లైన్ ఇన్స్పెక్టర్ షేక్ దావూద్, లైన్ మెన్ . నాగేశ్వర రావు ల ఆధ్వర్యంలో ఇట్టి పనిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు. ఈ సందర్భంగా వారిని సర్పంచ్ అశోక రాణి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కాంట్రాక్టర్ అశోక్ నాయక్ మరియు ఇతర సిబ్బంది కూడా ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో హైదరాబాదు విద్యుత్ డి ఈ పవర్ కోటేశ్వరరావు మరియు నేలకొండపల్లి మండల నాయకులు – చెరువు మాధవరం మత్స్య పారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షులు రాధాకృష్ణమూర్తి, పాటు ఇతర విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో పవర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ... విద్యుత్ శాఖ అందిస్తున్నటువంటి సర్వీసును ప్రతి ఒక్క విద్యుత్ వినియోగదారుడు మరియు కొత్తగా విద్యుత్ కనెక్షన్ కావాలని అనుకునేవారు వినియోగించుకోవాలని ఆకాంక్షించారు, నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ యాజమాన్యానికి విద్యుత్ వినియోగదారులు మరియు కొత్తగా కనెక్షన్ కావాలని కోరుకునే వారికి త్వరితగతిన స్పందించి వారి సర్వీస్లను మంజూరు చేస్తున్న విషయాన్ని కొనియాడుతూ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- 23వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సమ్మె
- ట్రాన్స్ పోర్ట్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి జిల్లా ఉపేందర్
- సమస్యలకు పరిష్కారం మార్గం పోరాటాలే
- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కిలారు సురేష్
- ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం అండగా ఉంటాం
- బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ
- ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా
- మాజీ జెడ్పీటిసి మోదుగు సుధీర్ బాబు






**బోనకల్, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి):**
ఆటో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ట్రాన్స్ పోర్ట్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి జిల్లా ఉపేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్లో బోనకల్ – జగ్గయ్యపేట, బోనకల్ – వైరా ఆటో అడ్డ సెంటర్ ను జిల్లా ఉపేందర్, బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ ఆదివారం ప్రారంభించారు. బోనకల్ – జగ్గయ్యపేట అడ్డా సెంటర్లో సిఐటియు దిమ్మ పై ట్రాన్స్ పోర్ట్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి జిల్లా ఉపేంద్ర ఆవిష్కరించారు. బోనకల్ – వైరా ఆటో అడ్డా సెంటర్లో సి ఐ టి యు దిమ్మెను జిల్లా కోశాధికారి ధరావత్ రాందాస్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బోయినపల్లి వీరబాబు సి ఐ టి యు జెండాలను ఆవిష్కరించారు. అనంతరం రెండు సెంటర్లలో బోనకల్ – జగ్గయ్యపేట అడ్డాను బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండా ప్రారంభించారు. బోనకల్ – వైరా అడ్డాను మాజీ జెడ్పీటిసి మోదుగు సుధీర్ బాబు ప్రారంభించారు. అనంతరం సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బోయినపల్లి వీరబాబు, సిఐటియు మండల నాయకులు షేక్ ఖాదర్ బాబా అధ్యక్ష వర్గంగా జరిగిన సమావేశములో జిల్లా ఉపేందర్ మాట్లాడుతూ... ఈనెల 23వ తేదీన ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా జె ఎ సి ఆటో డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మెలో ఆటో డ్రైవర్ల పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ 12 వేల రూపాయలు ఇవ్వాలని, ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా 5 లక్షల నుంచి 10 లక్షలు పెంచాలని డిమాండ్ చేశారు. అక్రమ చలాలను రద్దు చేయాలని, పెండింగ్ చలానా 80 శాతం తగ్గించాలని తదితర డిమాండ్స్ తో సమ్మె చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం బోనకల్ గ్రామపంచాయతీ పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తుందని బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ తెలిపారు. పంచాయతీ పాలకవర్గం ఏర్పడిన తర్వాత మా దృష్టికి ఆటో డ్రైవర్ అడ్డ సమస్య ఆటో డ్రైవర్ కి హామీ ఇచ్చిన ప్రకారం రెండు ఆటో అడ్డాలను ప్రారంభించామని తెలిపారు. భవిష్యత్తులో ఆటో డ్రైవర్లకు ఏ సమస్య వచ్చిన ఆ సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేసి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మాజీ జెడ్పీటిసి మోదుగు సుధీర్ బాబు మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు కిలారి సురేష్ మాట్లాడుతూ... సమస్యల పరిష్కారానికి పోరాటాలే పరిష్కార మార్గాలని, పోరాడితే పోయేది ఏముంది బానిస సంకెళ్లు తప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్, బోనకల్ – జగ్గయ్యపేట అడ్డా ప్రెసిడెంట్ తాళ్లూరి శ్రీకాంత్, బోనకల్ – వైరా అడ్డా ప్రెసిడెంట్ నాగటి బాబు, బోనకల్ – జగ్గయ్యపేట, బోనకల్ – వైరా అడ్డా డ్రైవర్లు బూసి, తాళ్లూరు సుధాకర్, తాళ్లూరు డేవిడ్, గోపి, పటాన్, గౌస్, వీరయ్య, షేక్ సైదా, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గుగులోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన ఆడపడుచులు..

-డీజే చప్పుళ్లతో హోరెత్తిన గ్రామం.
-ముత్యాలమ్మ తల్లి ఆలయానికి పోటెత్తిన భక్తజనం.
-బాణసంచా కాలుస్తూ సంబరాలు.. ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులు..
-హస్నాబాద్ గ్రామం లో అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ బోనాల జాతర.



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి, ఆగస్టు 16:**
తిరుమలాయపాలెం మండలం లోని హస్నాబాద్ గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బోనాల జాతర అంగరంగ వైభవంగా జరిగింది. జాతర సందర్భంగా గ్రామం మొత్తం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆడపడుచులు బోనమెత్తుకుని భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లి ఆలయానికి తరలివచ్చారు. డీజే చప్పుళ్లతో, బాణసంచా కాలుస్తూ భక్తులు సంబరాలు జరుపుకోవడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.మహిళలు తలపై బోనాలను ఎత్తుకుని డీజే చప్పుళ్ల నడుమ ఉత్సాహంగా ఆలయానికి చేరుకున్నారు. ముత్యాలమ్మ తల్లి బోనాల జాతరను పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ కొవ్వూరి పద్మ సత్తిరెడ్డి ,ఉపసర్పంచ్ మాగి బాలకృష్ణ, ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు భక్తుల రాకపోకలకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు.మార్గమంతా బోనాలతో తరలివచ్చిన మహిళలు, భక్తుల సందడితో హస్నాబాద్ గ్రామం కళకళలాడింది. ఆలయానికి చేరుకున్న భక్తులు ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకున్నారు.జాతర సందర్భంగా భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కొనసాగిస్తూ కొందరు భక్తులు కోళ్లు, మేకలతో సాంప్రదాయబద్ధంగా బలులు సమర్పించారు. ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ, మొక్కులతో ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.బోనాల ఊరేగింపులో డీజే చప్పుళ్లు, బాణసంచా పేలుళ్లతో యువత, మహిళలు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు సైతం జాతారను చూసేందుకు తరలిరావడంతో గ్రామంలో సందడి నెలకొంది. ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని భక్తులు ప్రార్థించారు. హస్నాబాద్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో జాతర ఘనంగా జరిగింది. ఆధ్యాత్మికత, సంప్రదాయం, ఉత్సాహం కలగలిపి సాగిన ముత్యాలమ్మ బోనాల జాతరతో హస్నాబాద్ గ్రామం పండుగ శోభను సంతరించుకుంది.

## ఆగస్టు 26న మధిరలో ఉచిత రక్తదాన శిబిరం

### మౌలానా షేక్ ముజాహిద్

మధిర ప్రజా జ్యోతి మిలాద్–ఉన్–నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆగస్టు 26వ తేదీన మధిర పట్టణంలోని షాదీఖానాలో భారీ ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ తెలిపారు.ఆదివారం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ నివాసంలో, ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో మౌలానా మాట్లాడారు.ఈ రక్తదాన కార్యక్రమం ఆగస్టు 26న ఉదయం 9:00 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.మహమ్మద్ ప్రవక్త అందించిన ప్రేమ, సోదరభావం,మానవ సేవ సందేశాన్ని ఆచరణలో చూపేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మౌలానా షేక్ ముజాహిద్ వివరించారు. మనం చేసే రక్తదానం ముఖ్యంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్న పిల్లల ప్రాణాలను కాపాడటానికి,అత్యవసర చికిత్స పొందుతున్న రోగులకు ఎంతో దోహదపడుతుందని అన్నారు.ఈ మహోన్నత సేవా కార్యక్రమంలో మధిర పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల యువత,సోదరులు, స్వచ్ఛంద సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే మీ స్నేహితులు,బంధువులను కూడా ప్రోత్సహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సంఘం నాయకులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



## గ్రామ కమిటీలే కాంగ్రెస్ పార్టీకి పునాధి

**నేలకొండపల్లి, ఆగస్టు 16 ప్రజా జ్యోతి:**
గ్రామ కమిటీలే పార్టీకి పునాధిరాళ్లగా నిలుస్తాయని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ అన్నారు.మండలం లోని గువ్వలగూడెం లో ఆదివారం కాంగ్రెస్ గ్రామ కమిటి సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ నూతన కమిటిని ఎన్నుకున్నారు. గ్రామ కమిటి అధ్యక్షుడు గా జిల్లపల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గా ఎస్.కె.చిన్న ఖాసిం, కోశాధికారి గా అంగడాల పెద్ద ఎర్రయ్య లతో పాటు మరో 25 మందిని కార్యవర్గం సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...గ్రామ కమిటి పటిష్టంగా ఉంటేనే పార్టీ బలోపేతం అవుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల గురించి నూతన కమిటి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి ని ప్రతీ గడప కు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కమిటి బాధ్యతగా పని చేస్తూ ఇటు పార్టీకి, అటు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. జిల్లాలోనే గువ్వలగూడెం కమిటి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్ రావెళ్ల జ్యోతి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# హత్య కేసు ఛేదనలో ప్రతిభ..

## ఎస్ఐ జగదీష్‌కు ఉత్తమ పోలీస్ ఆఫీసర్ అవార్డు..

**తిరుమలాయపాలెం, ప్రజాజ్యోతి, ఆగస్టు 16:**
విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచి, క్లిష్టమైన హత్య కేసును ఛేదించిన తిరుమలాయపాలెం ఎస్ఐ కూచిపూడి జగదీష్‌కు ప్రభుత్వం ఉత్తమ పోలీస్ ఆఫీసర్ అవార్డుతో సత్కరించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న వృద్ధురాలి హత్య కేసు పోలీసులకు సవాల్‌గా మారింది. అయితే ఎస్ఐ జగదీష్ ఆధ్వర్యంలో పోలీసులు కేసును వివిధ కోణాల్లో దర్యాప్తు చేసి కీలక ఆధారాలను సేకరించారు. నేరానికి పాల్పడిన ఇద్దరు నిందితులను గుర్తించి అరెస్టు చేయడంతో పాటు రిమాండ్‌కు తరలించారు. కేసును వేగంగా ఛేదించి నిందితులను చట్టం ముందు నిలబెట్టడంలో ఎస్ఐ జగదీష్ చూపిన ప్రతిభను ప్రభుత్వం గుర్తించింది.
ఈ సందర్భంగా అవార్డు అందుకున్న ఎస్ఐ జగదీష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ తరఫున ఉత్తమ పోలీస్ ఆఫీసర్ అవార్డు అందుకోవడం తనకు గర్వంగా ఉందన్నారు. ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.




ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కల్పించడం పోలీసుల ప్రధాన కర్తవ్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ చట్టపరంగా సేవలందిస్తానని పేర్కొన్నారు. ఉత్తమ పోలీస్ ఆఫీసర్‌గా అవార్డు అందుకున్న ఎస్ఐ జగదీష్‌ను కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్ఐ రాజయ్య, ఏఎస్ఐ టీ. హరీష్, కానిస్టేబుళ్లు వీరస్వామి, రామ్మూర్తి, ఎల్‌వీ కిషన్, సునీత, సౌజన్య, హోంగార్డు ఉప్పలయ్య తదితరులు అభినందించారు.

# ప్రజా సంక్షేమమే ఊపిరిగా నీతి,నిజాయితీలకు నిలువుటద్దం జె. స్వర్ణలత

**80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా జిల్లా ఉత్తమ అధికారిణిగా అవార్డు స్వీకరణ**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
సమాజ సేవే పరమావధిగా, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిరంతరం శ్రమిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంక్షేమ అధికారిణి జె.స్వర్ణలత లేనినాకు మరొక అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆమె కనబరిచిన అసమాన సేవలకు గాను రాష్ట్ర వ్యవసాయ, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా "జిల్లా ఉత్తమ ఉద్యోగిని" అవార్డును అందుకున్నారు.
క్షేత్రస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విజయాల పరంపర స్వర్ణలత లేనినా సేవా ప్రస్థానం ఈనాటిది కాదు. క్షేత్రస్థాయి ఉద్యోగిగా తన ప్రయాణాన్ని ప్రారంభించి, నేడు జిల్లా స్థాయి అధికారిణిగా ఎదిగినంత వరకు ఆమె పనిచేసిన ప్రతి జిల్లాలోనూ తనదైన ముద్ర వేశారు. సాధారణ ఉద్యోగి నుండి ఉన్నతాధికారి వరకు ఆమె పనిచేసిన అన్ని ప్రాంతాలలోనూ "ఉత్తమ ఉద్యోగిని"గా పురస్కారాలు అందుకోవడం ఆమె నిబద్ధతకు, దక్షతకు తార్కాణం. ఒకే అధికారిణి ఇన్ని జిల్లాల్లో వరుసగా ఉత్తమ అవార్డులు సాధించడం ప్రభుత్వ శాఖల్లో ఒక అరుదైన ఘనతగా నిలిచింది. గిరిజన ప్రాంతాల్లో 'వేయి రోజుల సంరక్షణ' ఒక అద్భుత విజయం మారుమూల, ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మాతృ-శిశు మరణాల నివారణే ధ్యేయంగా ఆమె చేపట్టిన కార్యక్రమాలు విశేష ఫలితాలను ఇచ్చాయి. ముఖ్యంగా గర్భం దాల్చిన నాటి నుండి బిడ్డకు రెండేళ్లు వచ్చే వరకు (తల్లి-బిడ్డల 1000 రోజుల సంరక్షణ) అత్యంత పటిష్టంగా నిర్వహించారు. ఏజెన్సీ లోతట్టు ప్రాంతాల్లోని గిరిజన గర్భవతులు,బాలింతలు,పసిపిల్లలకు పోషకాహారం అందించడంలో మరియు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించడంలో ఆమె అహర్నిశలు శ్రమించారు. సొంత కుటుంబాన్ని మరచి ప్రజలనే కుటుంబంగా భావించి: నీతి,నిజాయితీ, సమయపాలన మరియు ప్రజాసేవలో రాజీపడని నైతికతకు ఆమె చిరునామాగా నిలిచారు. వ్యక్తిగత స్వార్థాన్ని, సొంత కుటుంబ సమయాన్ని పక్కనబెట్టి, జిల్లా ప్రజల సంక్షేమాన్నే తన సొంత కుటుంబ బాధ్యతగా భావించి విధులు నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు చిట్టచివరి లబ్ధిదారునికి కూడా సమర్థవంతంగా అందేలా ఆమె క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.
అభినందనల వెల్లువ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం పట్ల జిల్లా కలెక్టర్, మహిళా ఉద్యోగులు, ఐసిడిఎస్ సిబ్బంది,ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గిరిజన సంఘాల నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. స్వర్ణలత లేనినా గారి నాయకత్వంలో పనిచేయడం తమకెంతో గర్వకారణమని,ఆమె సేవలు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలను తెచ్చిపెట్టాలని సహోద్యోగులు మరియు అభిమానులు ఆకాంక్షిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనినా మాట్లాడుతూ క్షేత్రస్థాయి సిబ్బందిని అంగనవాడి టీచర్ నుండి జిల్లా కార్యాలయ సిబ్బంది వరకు అందించిన సహాయ సహకారాలు నాకు ఈ గౌరవ మర్యాదలు తెచ్చిపెట్టాయని, మునుమందు కూడా ఇదే ఉత్సాహంతోటి పనిచేసే గిరిజన ప్రజలకు మరింత చేరువై పోషకారలోపరహిత జిల్లాగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

13



# ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ (సర్ )

**గాంధీభవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు,నియోజకవర్గ కో ఆర్డినేటర్ లకు జరిగిన శిక్షణా తరగతులకు హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆదివారం గాంధీభవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు,నియోజకవర్గ కో ఆర్డినేటర్ లకు సర్ ఫేజ్ 2 పై శిక్షణా తరగతులు నిర్వహించారని, సర్ ప్రక్రియలో ఫేజ్ 2 ను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని బూత్ లెవెల్ ఏజెంట్లను, బూత్ లెవెల్ ఇంచార్జీలను అప్రమత్తం చేయాలని దిశా నిర్దేశం చేశారని,అదే విధంగానేడు ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేసి 18-08-2026 గ్రామ పంచాయతీ లలో అందుబాటులో ఉంటాయని బూత్ లెవెల్ ఏజెంట్లు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి,పాత ఓటర్ జాబితా లో ఓటు లేని ఓటర్లు,తల్లిదండ్రుల,పూర్వీకుల వివరాలు అందించిన వారి ఓట్లను జాబితాలో చేర్చేవిధంగా మరియు దొంగవోట్లను చేర్చకుండా బూత్ లెవెల్ ఏజెంట్లు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, లిజిల్లా లోని బూత్ లెవెల్ ఏజెంట్లకు టి పి సి సి లో సుశిక్షితులైన శిక్షకులచే శిక్షణా తరగతులు నిర్వహిస్తామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# దేశంలో అభివృద్ధి చెందుతున్న అవినీతి, దోపిడి

**సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు**

**బోనకల్, ఆగస్టు 16(ప్రజా జ్యోతి):**
దేశంలో అవినీతి, దోపిడి, నిరుద్యోగ సమస్య అభివృద్ధి చెందుతున్నాయని సిపిఎం రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం నందు కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఈ స్టడీ సర్కిల్ లో పురోగమిస్తున్న కమ్యూనిస్టు దేశం చైనా అనే పాఠాన్ని పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు బోధించారు.
మనకంటే ఎక్కువ జనాభా కలిగిన చైనా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని కానీ మన దేశంలో అవినీతి, నిరుద్యోగ సమస్య, దోపిడి అభివృద్ధి చెందుతున్నాయని, ప్రపంచంలో నేనే గొప్ప అని చెప్పుకునే అమెరికాకు ధీటైన ఆర్థిక శక్తిగా చైనా ఎదుగుతుందని ఇప్పటికే అనేక రంగాలలో అమెరికా కంటే ముందంజలో ఉన్నదని ఇది కమ్యూనిస్టు పాలన వలన సాధ్యమైందని బోధించారు. కొన్ని సంవత్సరాలలో జిడిపి లోను, డాలర్ విషయం లోను అమెరికాను దాటుతుందని చెప్పారు. ఈ క్లాసుకి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, నాయకులు నోముల పుల్లయ్య, పిల్లలమర్రి వెంకట అప్పారావు, కూచిపూడి మురళి, గుగులోతు నరేష్, కొసాని సూర్యప్రకాశరావు, బంధం వెంకటరాజ్యం, సిఐటియు జిల్లా నాయకులు బోయినపల్లి వీరబాబు, చేపూరి వెంకటేశ్వర్లు, బిల్లా విశ్వనాథం, చింతాల నాగేశ్వరరావు, ఉప్పర శ్రీను, పెద్దప్రోలు కోటేశ్వరరావు, సాయికుమార్ హాజరయ్యారు.

